# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 11-అద్భుతముగా పట్టబడిన చేపలు

(THE WONDERFUL CATCH OF FISHES)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి Bible Stories for Children to Read and Color

(THE WONDERFUL CATCH OF FISHES)



## *11-అద్భుతముగా పట్టబడిన చేపలు* (THE WONDERFUL CATCH OF FISHES)

*లూకా 5:1-11*

ఒక దినమున యేసు ఓ సరస్సు ఒడ్డున నిలుచుండెను. అక్కడ జాలరులు తమ వలలను కడుగుకొనుచుండిరి. యేసును చూచుటకు మరియు ఆయన మాటలను వినుటకు అనేకమంది ప్రజలు గుంపులుగా అక్కడకు వచ్చిరి. యేసు జాలరులలో ఒకడైన పేతురును చూచి అందరికి వాక్యమును చెప్పుటకు అతని దోనెను అడిగి తీసుకొనెను. యేసు తన వాక్యమును చెప్పుట ముగించిన తరువాత ఆయన పేతురుతో, "నావను లోతుగా నడిపించి చేపలు పట్టుటకు వలను వేయుము" అని చెప్పెను. అది చేపలు పట్టుటకు సరియైన సమయముకాదని పేతురుకు బాగుగా తెలియును. ఎందుకనగా మధ్యాహ్న సమయము చేపలు పట్టే సమయము కాదు. మరియు లోతైన నీటి స్థలములు చేపలు పట్టుటకు అనువైన స్థలముకాదు. అయినప్పటికి యేసు చెప్పినరీతిగా పేతురు వలను వేసెను. అద్భుతముగా అనేక చేపలు వలలో పడినందున వారి దోనె మునిగిపోసాగెను. వారికి ఆ చేపలను ఒడ్డుకు చేర్చుటకు తోటి జాలరుల సహాయము అవసరమైనది. దీనివలన యేసు ఓ మాములు వ్యక్తి కాదని ప్రభువైన క్రీస్తని మరియు లోక రక్షకుడని వారు తెలుసుకొనిరి. దీనితో పేతురు, యాకోబు మరియు యోహానులు తమ దోనెలను, తమ వృత్తిని విడచి యేసును వెంబడించుటకు తీర్మానము చేసుకొనరి.

ప్రార్థన

ప్రియమైన యేసు, మీరు అన్నిటిని చేయుటకు శక్తిగల దేవుడవు. మీరు మాకు రక్షకునిగా ఉండి మాకు మేముగా మా పాపమునుండి రక్షింపబడలేని స్థితిలోనుండి మమ్మును రక్షించినందుకు వందనములు. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

మత్తయి 19:26 "ఇది మనుష్యులకు అసాధ్యమేగాని దేవునికి సమస్తము సాధ్యమే."

కొలస్సీ 1:16 "ఏలయనగా ఆకాశమందున్నవియు, భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని... ఆయన (యేసు) ద్వారా సృజింపబడెను."

# బైబిల్ లోని జీవులు

## చేప



చేపలలో అనేక రకములు కలవు. కొన్ని చిన్నవి మరికొన్ని చాలా పెద్దవి. కొన్నిచేపలు స్వచ్ఛమైన నీటితో ఉండే చెరువులలోను మరియు నదులలోను నివసిస్తాయి. మిగిలినవి ఉప్పునీటితో ఉండే సముద్రాలలో నివసిస్తాయి. కొంతమంది చేపలను పెంచుతూఉంటారు.

పేతురు, యేసు శిష్యుడగుటకు తన చేపలు పట్టు వృత్తిని విడచిపెట్టినాడు.

# లూకా 5:8-11

8సీమోను పేతురు యిది చూసి యేసు
కాళ్ళపైపడి, “నేనొక పాపిని. వెళ్ళిపొండి ప్రభూ!”
అని అన్నాడు. 9అతడు, అతనితో ఉన్న వాళ్ళు తాము
పట్టిన చేపలు చూసి ఆశ్చర్యపోయారు. 10వీళ్ళే కాక
జెబెదయి కుమారులు యాకోబు, యోహానులు
కూడా ఆశ్చర్యపోయారు. వీళ్ళు సీమోను భాగస్థులు.

యేసు సీమోనుతో, “చింతించకు. ఇప్పటి నుండి
నువ్వు మనుష్యుల్ని పడ్తావు!” అని అన్నాడు.
11వాళ్ళు పడవలు ఒడ్డుకు చేర్చి అన్నీ వదిలేసి
ఆయన్ని అనుసరించారు.

Translated by CLCI Bible College - Nidubrolu